# క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**- కలెక్టర్ పి ప్రావిణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజా జ్యోతి) :** క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యచికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మార్చి,24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు నియోగించడంతో పాటు ... వివరాలు 2లో..




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

మంగళవారం 25,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10


# ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి భిక్షపతి

# సేవలు చిరస్మరణీయం

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**






**పరకాల, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి బిక్షపతి సేవలు చిరస్మరణీయమని వరంగల్, ఖమ్మం ,నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు .సోమవారం పట్టణంలోని స్థానిక ఎంఎన్ రావు ఫంక్షన్ హాల్ లో ఎల్లంకి బిక్షపతి ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన ఎల్లంకి బిక్షపతి ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన నాటి నుండి విద్యార్థులకు ఉత్తమ విద్య బోధిస్తూ ఉపాధ్యాయ వృత్తి అంకిత భావంతో పనిచేస్తూ ప్రభుత్వ మన్న లలు పొంది సమాజ దిక్సూచిగా విద్యార్థుల కు ఉత్తమ సేవలు అందించడం గర్వకారణమన్నారు. ఈ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి గౌరవం ఏ వృత్తిలో ఉండదని, భవిష్యత్తు తరాలకు దిక్సూచిక గుర్తింపు పొందేది కేవలం ఒక ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు .జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కనపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఉత్తమ విద్య బోధిస్తూ ఉన్నత స్థాయిలో విద్యార్థుల ఎదుగుదలకు బంగారు బాటలు వేసిన ఘనత ఎల్లంకి బిక్షపతి గారికి దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా సుదీర్ఘకాలం వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంకితభావంతో పనిచేస్తూ ఉపాధ్యాయ సంఘం లో ఎన్నో పదవులు అనుభవించి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేస్తూ కరోనా కాలంలో సైతం ఉపాధ్యాయులకు ఆన్లైన్ విద్యాబోధన అందించుటకు కృషి చేసిన ఉత్తముడు అని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్టియు ధ్యేయం అన్నారు .అనంతరం పదవి విరమణ పొందిన ఎల్లంకి బిక్షపతిని ఉపాధ్యాయ సంఘాలతో పాటు ప్రముఖులు ,మేధావులు ,విద్యార్థులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం పిఆర్టియు నాయకులు రేగురి సుభాకర్ రెడ్డి ,కుసుమపు కిరణ్, ముద్దమల్ల రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు గోరంట్ల సంతోషం, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఖాళి ప్రసాద్, ఆవోపా రాష్ట్ర నాయకులు నాగ బండి విద్యాసాగర్ ,హనుమకొండ పిఆర్టి జిల్లా అధ్యక్షులు ఫలిత శ్రీహరి ,భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కిష్టయ్య ,రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల విద్యాధికారులు ప్రభాకర్ ,రాజు , మలహర్ మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబు, మొగుళ్ళపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పింగిల్ విజయపాల్ రెడ్డి ,మాజీ విద్యాధికారి పగడాల ఐలయ్య ,పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు సాంబమూర్తి ,లింగమూర్తి, రాజేందర్ బాబు ,బిక్షపతి ,సాంబ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ,సత్యనారాయణ ,కృష్ణమూర్తి, రామన్న, శివకుమార్ , రాజ్ కుమార్, హరిప్రసాద్, ఆవోపా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సూర్యదేవర సదానందం, విజయ్ ,రాధాకృష్ణ,విజయ్ కుమార్ ,సతీష్, రాజేశ్వర్ రెడ్డి ,జగ్గయ్య, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జీ ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ,అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి ప్రజల నుండిఅర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు.ప్రజావాణికి మొత్తం 27 దరఖాస్తులు వచ్చాయి.అత్యధికంగా రెవెన్యూ భూమిసమస్యలపై 8 దరఖాస్తులు,ఇతర శాఖల ఆఫీసులకు సంబంధించి 19 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీలను అన్నిరంగాలలో అభివృద్ధి చేయాలి

**-ఘనంగాఎస్సీ. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం జన్మదిన వేడుకలు**



**రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి :** ఆదివారం ఎస్సీ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తన స్వగృహంలో హైదరాబాదులో చింగిచెర్ల కు హాజరైన టీ.పీ.సీ.సీ కార్యదర్శి దళితరత్న అవార్డు గ్రహీత దబ్బెట రమేష్ మరియు టీ.పీ.సీ.సీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కో కన్వీనర్ నత్తి కొర్నిల్ ఎస్సీ. సెల్. స్టేట్ కార్యదర్శి గబ్బెట బాబు, స్టేట్ కో కన్వీనర్ కందికట్ల రాజయ్య ,ఎస్సీ సెల్ నాయకులు ఆరూరి సాంబయ్య, కళ్యాణ్ ఎర్ర రామచంద్రు పాసునూరి స్వామి ,ఈ వేడుకల్లో పాల్గొని ఘనంగా శాలువాలతో సన్మానించి ఫోటో ఫ్రేమ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు. ఎస్సీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. 8

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోండి

**-ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు**

**మరిపెడ,మార్చి24(ప్రజాజ్యోతి) :** ఈనెల మార్చి 26న,తానంచర్ల గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్శిబిరాన్నిఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ఐనాలపరశురాములు కోరారు.ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలల ఉచిత కంటి ఆపరేషన్ ప్రోగ్రాంకు గత వారం రోజులుగా మండల కో ఆర్డినేటర్ జినక సువార్త తన సిబ్బందితొ క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామపంచయతీ ఆవరణలొ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 26న, బుధవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ,ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రెగ్యులర్ గా వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని,వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త,తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్ , అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. 4



# క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**(మొదటీ పేజీ తరువాయి )**

సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదని కలెక్టర్ తెలిపారు భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం లోపాలను గుర్తించి సరిదిద్దడం ,మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీ బి రహిత తెలంగాణ , భారతదేశం కోసం కృషి చేయడం వారు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్ గా హనుమకొండ ముల్కనూరు, పరకాల లో పనిచేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ మరియు ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్ ,ట్రూ నాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీబి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకునేనెందుకు నెలకు రూపాయలు వెయ్యి రూపాయల నగదు,చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ జమ చేయబడుతుందని అన్నారు భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మైలారం గ్రామంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సోమవారం ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసిన ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు




**మరిపెడ,మార్చి24(ప్రజాజ్యోతి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవిఆధ్వర్యంలోవైద్య సిబ్బంది తో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 24 మార్చి,2025%-%ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ప్రపంచ క్షయ వ్యాధిథీమ్ మరియు ప్రాముఖ్యత గురించిమాట్లాడుతూప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం అనేది 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం,ఇది క్షయవ్యాధి (%ఐదీ%) నియంత్రణలో సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడానికి మరియు గౌరవించడానికి ఉద్దేశించబడింది. క్షయవ్యాధి మరియు దాని యాంటీమైక్రోబయల్ నిరోధకతను వీలైనంత వరకు నిర్మూలించడానికి నిరంతరం పెరుగుతున్న ఉద్యమంలో చేరాలని కూడా ఇది ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తుంది.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం ప్రపంచానికి మరణానికి కారణమయ్యే అంటు వ్యాధులలో క్షయవ్యాధి ఇప్పటికీ ప్రథమ హంతకుడిగా ఉందని గుర్తు చేస్తుంది. క్షయవ్యాధి నయం చేయగల మరియు నివారించగల వ్యాధి అయినప్పటికీ, క్షయవ్యాధి నియంత్రణకు అత్యంత ఖర్చుతో కూడుకున్నదిక్షయ అనేది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్,ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది.క్షయ వ్యాధి దగ్గు, తుమ్ము మరియు ఉమ్మివేయడం ద్వారా గాలి ద్వారా వ్యాపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాలో నాలుగో వంతు మందికి క్షయ వ్యాధి సోకిందని పరిశోదనలు తెలియజేస్తున్నాయి.తక్కువ మరియు మధ్యతరగతి ఆదాయ దేశాలను %ఐదీ% అధికంగా ప్రభావితం చేస్తున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా క్షయవ్యాధితో బాధపడుతున్న రోగుల జనాభా 170 కోట్లు,వీరిలో 58.7 కోట్లు ఆగ్నేయాసియాలో నివసిస్తున్నారు. ప్రతి సంవత్సరం 4000 కంటే ఎక్కువ మంది యూరోపి యన్లు ఈ అనారోగ్యంతో మరణిస్తున్నారు. భారతదేశంలో, దాదాపు 25,90,000 మంది క్షయవ్యాధితో బాధపడుతున్నారు, అంటే లక్ష మంది భారతీయ జనాభాలో ప్రతి 188 మందికి వ్యాధి సోకింది.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2025 థీమ్ఈ సంవత్సరం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2025 యొక్క థీమ్ “ అవును! మనం %ఐదీ% ని అంతం చేయగలం,కట్టుబడి, పెట్టుబడి పెట్టండి, పంపిణీ చేయండి. “ ఈ థీమ్ ప్రపంచ నిబద్ధత, పెరిగిన నిధులు మరియు ప్రజారోగ్య ప్రమాదంగా క్షయవ్యాధిని అంతం చేయడానికి తక్షణ చర్య యొక్క అత్యవసర అవసరాన్ని హైలైట్ చేస్తుంది.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతక్ష యవ్యాధి ఇప్పటికీ ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటువ్యాధి హంతకులలో ఒకటి. ప్రతి రోజు 4,400 మందికి పైగా క్షయవ్యాధి కారణంగా మరణిస్తున్నారు మరియు మరో 30,000 మంది ఈ నివారించదగిన మరియు నయం చేయగల వ్యాధి బారిన పడుతున్నారు.ప్రతి సంవత్సరం ఈతేదీన కార్యక్రమాలు మరియు వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా,ప్రపంచ ంలోని అత్యంత ప్రాణాంతక అంటువ్యాధి హంతకులలో ఒకదాని నివారణ జ్ఞానం గురించి ప్రజలలో అవగాహన మరియు వ్యాప్తిని పెంచే లక్ష్యాన్ని సాధించవచ్చు.క్షయవ్యాధి ఉన్న వ్యక్తి ముఖ్యంగా దగ్గు సమయంలో దానిని గాలి ద్వారా వ్యాపిస్తాడు. ఫలితంగా,చురుకైన క్షయవ్యాధి ఉన్న వ్యక్తులు ఇంట్లోనే ఉండాలని మరియు వారు ఇకపై అంటువ్యాధి నుండి బయటపడే వరకు వీలైనంత వరకు ఇతరులకు దూరంగా ఉండాలని వైద్యులు కోరుతున్నారు. గుర్తించడానికి %ఐదీ% యొక్క సాధారణ లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి:మూడు వారాల కంటే ఎక్కువ లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటంరక్తం లేదా శ్లేష్మంతో సంబంధం ఉన్న దగ్గు,ఛాతీ నొప్పి,లేదా శ్వాస తీసుకునేటప్పుడు లేదా దగ్గుతున్నప్పుడు నొప్పిఅనుకోకుండా బరువు తగ్గడం అలసట (సాధారణ బలహీనత)జ్వరం (సాధారణంగా 60-85% మంది రోగులలో) రాత్రిపూట చెమటలు (నిద్రలో అధికంగా చెమట పట్టడం)చలి (తీవ్రంగా వణుకు)వంటి లక్షణాలు ఉంటాయి. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శన్, ఆచార్యులు,లక్ష్మి కుమారి,సిరి,సాయి శ్రీ, ఝాన్సీ,ఉపేంద్ర,తరణి, ఎన్ఎంఎంఎస్ తదితరులు పాల్గొన్నారు. 6

## ఆహార ఆరోగ్యసూత్రాలపై అవగాహన



**చిట్యాలమార్చి, 24(ప్రజాజ్యోతి):** మండలంలోని భీష్మ నగర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ బి. సుజాత ఆధ్వర్యంలో 4 శాఖలు ఐ సి డి యస్, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా శక్తీ,సఖి కేంద్రం సమన్వయంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్యవివాహాలు వరకట్న నిషేధం దత్తత మహిళలకు పిల్లలకు ఉన్న చట్టాలు హక్కులు టోల్ ఫ్రీ నెంబర్ల గూర్చి పిల్లల చదువు ప్రాముఖ్యత ఉచితమైన హాస్టల్ సౌకర్యాలు వివిధ వృత్తుల్లో శిక్షణ తరగతుల గూర్చి వివరించారు. మహిళలు బాలికలు తీసుకోవాల్సిన ఆహార ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. మహిళా శక్తి నుండి అనూష, మమత హెల్ప్ లైన్ నుండి కళావతి సఖి సెంటర్ నుండి గాయత్రి మహిళలు కిశోర బాలికలు అంగన్వాడీ టీచర్స్ సుజాత, వసంత, సాధన, మమత లు పాల్గొన్నారు.

## అంగన్వాడి 1 సెంటర్లో ఘనంగా జన్మదిన వేడుకలు



**చిట్యాల,మార్చి, 24(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అంగన్వాడీ 1 సెంటర్ లో సూపర్వైజర్ జయప్రద ఆదేశాల మేరకు విద్యార్థుల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శీలపాక నాగరాజు వనితల కుమారుడు సాహసమిత్ర పుట్టినరోజు సోమవారం నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉష కంపెనీ అసిస్టెంట్ సేల్స్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ మెండు వెంకట్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ స్వీట్లను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ల నుండి అందుతున్న పౌష్టికాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి సెంటర్లో ఆట పాటల విద్యతో విద్యార్థుల భవితవ్యాన్ని సక్రమంగా తీర్చిదిద్దడానికి అంగన్వాడీ టీచర్స్ ఆయాల కృషిని ఆయన అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోగ్య కమిటీ సభ్యులు అంగన్వాడి టీచర్ సంధ్యారాణి ఆయా లావణ్య పాల్గొన్నారు. 20

## జాతీయ మానవ హక్కుల కమిటీ హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా 'కొమ్ము రాజు' నియామకం..



**దామెర, మార్చి 23 (ప్రజాజ్యోతి):**
జాతీయ మానవ హక్కుల కమిటీ హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా 'కొమ్ము రాజు' ను నియమించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడీగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాల్నే లక్ష్మి మరియు హన్మకొండ జిల్లా చైర్మన్ దుబాసి నవీన్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ గంగుల అశోక్ ఆద్వర్యం లో హన్మకొండ లో సమావేశం నిర్వహించడం జరిగింది. హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా కొమ్ము రాజు ను నియమించారు. నూతనంగా ఎన్నికైనా కన్వీనర్ మాట్లాడుతూ... తన పై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి సంస్థలో సభ్యుడిగా ఎల్లప్పుడూ రాష్ట్ర చైర్మన్, జిల్లా చైర్మన్ లకు సహకరిస్తామని సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, పేద ప్రజల తరపున చట్టపంమైన ప్రక్రియలో మన హక్కులకు భంగం కలుగకుండా కృషి చేస్తానని అన్నారు.

## కేంద్రప్రభుత్వం "ఒకే దేశం-ఒకే ఎన్నిక"ను భాజాపా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి..!

**-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీ.కే.రాంబాబు**



**సంగెం,గీసుగొండ,మార్చి24(ప్రజాజ్యోతి):** కేంద్రప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసెందుకు బిల్లు రూపొందించిందని,ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లెందుకు బాజాపా కార్యకర్తలు విసృతంగా ప్రచారం నిర్వహించాలని బాజాపా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు అన్నారు. సోమవారం రోజున బీజేపీ జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఒకే దేశం -ఒకే ఎన్నిక,భారతదేశం ఏకకాలిక ఎన్నికల సంస్కారణాల కార్యశాల నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు మాట్లాడుతూ.. భారతదేశంలో విపక్ష పార్టీలవి అవకాశవాద రాజకీయాలు అని,ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన విధంగా ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీల అమలు చేతకాక తెలంగాణ రాష్ట్రంలో ,కాంగ్రెస్ ,బిఆర్ఎస్,ఎంఐఎం దృష్ట్యా రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ పై దుష్ప్రచారం చేస్తూ,ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని డిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అనే చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,జిల్లా సీనియర్ నాయకులు అరే కుమార్,మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు బండారి కళ్యాణ్,మాజీ డివిజన్ అధ్యక్షులు సుంకరి రాజు, కార్యక్రమం కన్వినర్ సభవత్ గణేష్,కో కన్వినర్ సంకటాల శ్రీనివాస్,శక్తి కేంద్ర ఇంచార్జి బైకని వెంకటేష్,బొమ్మగాని దిలీప్,డివిజన్ సీనియర్ నాయకులు సభవత్ నాగరాజు,భూత్ అధ్యక్షులు సరిత,అశోక్,బోసు రాజేష్,పొలాబోయిన నవీన్,తోగరు రాజ్ కుమార్,పర్శ నాగరాజు జిల్లా డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టండి

**-మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్**



**పరకాల మార్చి 24 (ప్రజాజ్యోతి):**
జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఏలాంటి నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ అన్నారు. పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఆర్ డబ్ల్యు యస్, విద్యుత్ శాఖ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎండలు విపరీతంగా పెరిగి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఏలాంటి నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు . మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ బోర్లు చెడిపోయినా విద్యుత్ సరఫరా సమస్యలు ఉన్నా ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లైతే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు యస్ డిప్యూటీ ఈఈ మధుకుమార్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ జయశంకర్, విద్యుత్ శాఖ ఏఈ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో కార్యదర్శిపై పిర్యాదు



**మహాముత్తారం,మార్చి 24. ప్రజాజ్యోతి**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట గ్రామానికి చెందిన రాజు అనే రైతు మదారం పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణిపై పిర్యాదు చేసినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాస్ రావు ఏవో అనూష ఐసిడిఎస్ నాగరాణి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ ఏఈవో శివకృష్ణ పాల్గొన్నారు. 14

## అసమానతలు లేని రాజ్యం కోసం పోరాడాలి

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**

**-ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన**



**మరిపెడ,మార్చి24(ప్రజాజ్యోతి)**
ఈ దేశంలో కులం మతం ప్రాంత భేదాలు లేకుండా అసమానతలు లేని రాజ్యం కోసం పోరాడాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవుల 94వ వర్ధంతి సందర్భంగా మరిపెడ మండల కేంద్రం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు అగ్ర భాగాన నడిచారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర జరిగిన సభలో అలవాల వీరయ్య మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా అతి చిన్న వయసులో పోరాడి చరిత్ర వారి కుందన్నారు. భారత స్వారభామ అధికారాన్ని బ్రిటిష్ దోచుకొని తింటుంటే, చూసి చలించలేని భగత్ సింగ్ రాజగురు సుఖదేవులు ఆనాటి పార్లమెంటు భవనంపై పొగ బాంబులు ఉసిరినందుకు దేశద్రోహం చట్టం కింద వారిని జైల్లో బంధించడం జరిగిందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ముగ్గురు యువకులను ఈ దేశం ఎప్పటికీ మర్చిపోలేదని వారు నాటిన విత్తనాలే రేపటి విప్లవాలకు నాంది పలకాలని అలవాల వీరయ్య యువకులకు పిలుపునిచ్చారు. ఈరోజు అనేక ప్రజాసంఘాలలో పనిచేస్తున్న ప్రజా ఉద్యమకారులు వారిచ్చిన స్ఫూర్తితో ఉద్యమిస్తున్నారని స్పష్టం చేశారు. కానీ నేడు మన దేశ సంపద పిడికెడు మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని,కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటలు యువకులకు పగటి కలగానే మిగిలిందని కేంద్ర ప్రభుత్వంపై వీరయ్య మండిపడ్డారు. అందుకే ఈ రాష్ట్రంలో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో ఉపాధి రంగంగా ఉన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని రానున్న కాలంలో యువతరం ఉద్యమాలకు వచ్చి పిడికిలి బిగించాలని వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతిబాస్, పట్ల మధు,సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య,డివైఎఫ్ఐ నాయకులు బోడపట్ల రాజశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, నాయకులు నందిపాటి వెంకన్న, కెవిపిఎస్ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్ర వెంకన్న,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, మహిళా సంఘం సభ్యురాలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలి



**మహాముత్తారం,మార్చి 24. ప్రజాజ్యోతి**
ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ దండు శ్రీనివాస్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని కష్టపడి పని చేసిన రవీందర్ సులోచన సుమన్ సుజాత మరియు ఆశ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తమ ప్రదర్శన అవార్డులకు ఎంపికై సర్టిఫికెట్ పొందారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దీప్తి హేమలత గీతాంజలి సుధ నర్సింగ్ ఆఫీసర్లు మార్తాండ రావు ల్యాబ్ టెక్నీషియన్ రాజు భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముప్పై ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ..

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ**



**ఆత్మకూరు, మార్చి 24 (ప్రజాజ్యోతి):** మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ముప్పై ఏళ్ళు అలుపెరగని పోరాట ఫలితంగానే చట్ట భద్దత వచ్చిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భ ంగా ఆత్మకూరు మండలం, నీరుకుళ్ల గ్రామం లో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోవిందు నరేష్ హాజరైనారు. గ్రామ కూడలిలో అంబేద్కర్ విగ్రహాని కి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామం లో డప్పు సప్పుసప్పుల తో ర్యాలీ నిర్వహించా రు. అంబేద్కర్ జంక్షన్ వద్ద గ్రామస్తులను ఉద్దేశించి నరేష్ మాదిగ మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ,మాదిగ ఉపకులాలను సమీకరించి ముప్పై ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. పోరాటం లో ఎన్నో అవరోధాలు, ఇబ్బందులు, కుట్రలు,నిర్బంధాలు వచ్చిన మడమ తిప్పని పోరాటం చేశారని అన్నారు.పోరాటం లో మాదిగ అమరుల త్యాగాలు మరువలేని దని కొనియాడారు. కృష్ణ మాదిగ మిలిటెంట్ స్థాయి ఉద్యమాలు చేస్తూనే,అన్ని రాజకీయ పార్టీలను. దేశ ప్రధాని ని మాదిగ సభకు తీసుకొచ్చి, మెప్పించారని ఆయన పేర్కొన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రింకోర్టు ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని గుర్తించి, వర్గీకరణకు అనూలమైనా తీర్పు ఇచ్చిందని నరేష్ గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని కృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావడం తో అన్ని రాజకీయాల పార్టీల సహకారం తో అసెంబ్లీ లో ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొంద డం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షు డు సుకుమార్, నాయకులు సూరన్న, మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు అర్షం. స్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, బలరాం, అంబేద్కర్ సంఘం సభ్యు లు, మహిళలు, యువకులు, సంఖ్య లో పాల్గొన్నారు.

# మొండ్రాయి గ్రామంలో "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" మందిర నిర్మాణ అనుమతులను రద్దు చేయాలి..!

**-ప్రభుత్వభూమిని గ్రామ అభివృద్ధి కోసం ఉపయోగించి ,గ్రామ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలి**

**-స్థానిక తహసీల్దార్ రాజుకుమార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**



**సంగెం,మార్చి24, (ప్రజాజ్యోతి):** మండలంలోని మొండ్రాయి గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం కోసం ఇచ్చిన అనుమతులను వెంటనే వెనక్కితీసుకోవాలని సోమవారం రోజున గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ రాజుకుమార్ ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సంధర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ..పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచన మేరకు సంగెం మండలంలోని బంజారాల ఆరాధ్దైవమైన శ్రీ సంతులాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం ఇటీవల సంగెం ఎమ్మార్వోను కోరగా మాకు మొండ్రాయి గ్రామంలో 20 గుంటల భూమిని కేటాయిస్తున్నట్లు ప్రతిపాదనలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పంపినట్లు కొన్ని వార్త పత్రికల్లో,వాట్సప్ గ్రూపుల్లో చూడడం జరిగిందని తెలిపారు.మండలంలో బంజారా జనాభా అధికం గా ఉన్నందున వారి ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మందిరం నిర్మాణాన్ని మేము స్వాగతిస్తున్నామని,ప్రభుత్వ భూమిని గ్రామ అభివృద్ధి కోసమే ఉపయోగించి,గ్రామ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని అన్నారు.కానీ బంజార వారు ఉన్న గ్రామాల్లో ఎక్కడైనా కట్టుకోవడానికి మాకు అభ్యంతరం లేదని తెలిపారు.మా గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నది కొద్ది మాత్రమే గాని,గ్రామంలో ఒక్కరు కూడా బంజార వారు లేరు..ప్రభుత్వ భూమి ఎక్కువగా లేకపోవడం వలన గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,వేరే గ్రామానికి వెళ్ళాం౦౦౦. వంవిాళా నంషాలకం, కంల సంఘాలకు, యువతకు లైబ్రరీ,ఆటలడుకోవడానికి ప్రభుత్వ స్థలం లేక మెమే ఇబ్బందులు పడుతుంటే..వేరే గ్రా మాల వారికి 20 గుంటల భూమి కేటాయించడాన్ని వ్యతిరేకిన్తున్నామని అన్నారు.మా రెవిన్యూ పరిధిలో ఒక్క గుంట భూమిని కూడా వేరే గ్రామానికి కేటాయించినా గ్రామస్తులు అందరం ఒక్కటిగా ఉద్యమాలు చేయటానికైన వెనుకాడమన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని మొండ్రాయిలో ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామ అభివృద్ధి కోసమే ఉపయోగించి ,గ్రామ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మొండ్రాయి గ్రామస్థులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,పోషాల ప్రవీణ్ గౌడ్,కుమార్,వేల్పుల భద్రయ్య,కడుదురి రమేష్,తదితరులు పాల్గోన్నారు.

## అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి




**రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి**

కటోర నియమాలు ఉపవాస దీక్షలు రంజాన్ మాసంలో నిర్వహిస్తారు.రంజాన్ నెలలోనే ఖురాన్ ఉద్భవించింది.రాయ పర్తి అలంగిరి మస్జీద్ లో ఎస్.అర్.అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ఇ ఇఫ్తార్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాయపర్తి మండల కేంద్రంలో ని స్థానిక మస్జీద్ లో రంజాన్ పం డుగ ఉపవాస దిక్ష లు సందర్బంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావత్ ఇ ఇఫ్తార్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్నరాష్ట్ర మాజీ మం త్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచా ర్జఎర్రబెల్లి దయాకర్ రావు .ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆ ర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు.పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు లాయక్, నయీమ్ అబ్దుల్లా, రెహమాన్, అక్బర్, అప్సర్, రషీద్ , మహమ్మద్ అక్బర్ రియాజ్ అఫ్రోజు, నూరుద్దీన్ మండల పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# "ఒకే దేశం..ఒకే ఎన్నిక"..పై అవగాహన సదస్సు

**-నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తేవడానికి కృషి..**

**-బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి**



**సంగెం,మార్చి24(ప్రజాజ్యోతి):** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశానికి మేలు జరుగుతు ందని,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి అన్నారు.సోమవారం రోజున మండలంలోని గంగపుత్ర కమిటీ హాల్లో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నికపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దామెరుపుల చంద్రమౌళి మాట్లాడుతూ..పలుమార్లు ఎన్నికలు నిర్వహించడంతో దేశంపై ఆర్థిక భారం పడటంతో పాటు సమయం వృధా అవుతుందని అన్నారు.వాటిని తగ్గించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తేవడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ యాదగిరిరావు,బెజ్జంకి శేషాద్రి,కిసాన్ మోర్చా నాయకులు రెడ్డబోయిన సారమ్మ, జక్క చేరా లు యాదవ్,పొలబోయిన పైడి,రొట్టె రాంబాబు,ఇమ్మడి బాబు,తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకై అవగాహన ర్యాలీ



**వాజేడు,మార్చి, 24(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ల ఆదేశాల మేరకు మండలంలోని వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా వాజేడు, పేరూరు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో మండల కేంద్రంలోని పీహెచ్సీ నందు సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న, ఛాతిలో నొప్పి ఉన్న, తెమడలో రక్తం పడిన, సాయంత్రం పూట జ్వరం వచ్చిన, రాత్రిపూట చెమటలు పట్టిన, బరువు తగ్గిన, వెంటనే తెమడ పరీక్షను చేయించుకోవాలని ప్రజలకు తెలిపి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రతి పంచాయతీని టీబీ(క్షయ వ్యాధి) రహిత పంచాయితీలుగా తీర్చిదిద్దేందుకు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో వ్యాధులకు గురయ్యే వారిని గుర్తించి నిబద్ధతతో తెమడ నమూనాలను సేకరించి, పరీక్ష కేంద్రాలకు పంపించి, కేసులను గుర్తించి చికిత్స చేసి టీబీ రహిత వాజేడు మండలంగా తయారు చేయాలని సూచించారు. అనంతరం వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హనుమాన్ సెంటర్ వం-కు క్షయ వ్యాధి నిర్మూలనకై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్, డాక్టర్ యోషిత, డాక్టర్ జ్ఞానస, హెల్త్ సూపర్వైజర్లు వెంకటరమణ, కోటిరెడ్డి, హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, నోడల్ పర్సన్ శ్రీను, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, తిరుపతి, ఏఎన్ఎంలు నాగేంద్ర కుమారి, సత్యనాగవేణి, అను షా, ఛాయాదేవి, రాజేశ్వరి, కన్యాకుమారి, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఆశ వర్కర్ గా 'రజిని'



**దామెర, మార్చి 24 (ప్రజాజ్యోతి):**

ఉత్తమ ఆశ వర్కర్ గా దామెర మండలం కొగిల్వాయి గ్రామానికి చెందిన 'రజిని' ప్రశంస పత్రం అందుకుంది. ప్రపంచ టీబి దినోత్సవ సందర్భంగా కాకతీయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, జిల్లా క్షయ వ్యాధిని నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం ఆఫీసర్స్ సమక్షంలో టీబి వ్యాధి గ్రస్తులకు విశిష్ట సేవలు అందించిన కోగిల్వాయి ఆశ వర్కర్ కు బెస్ట్ ఆశా వర్కర్ గా ప్రశంసా పత్రము అందించారు. ఈ సందర్భంగా ఆమెను వైద్యధికారి డాక్టర్ మంజుల, కే అశోక్ బాబు ఎం పి హెచ్ ఈ ఓ మరియుటీబి నోడల్ పర్సన్ వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అభినందించారు.

## చిన్నారి సాయిప్రియ కు అండగా నిలిచి, ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయులు



**రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన బొమ్మెర సాయిప్రియ కు పాఠశాల ఉపాధ్యాయులు అండగా నిలిచారు. 10 సంవత్సరాల క్రితం తల్లి రక్షిత,ఇటివల తండ్రి సతీష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా చిన్నారి సాయి ప్రియ అనాధగా మిగిలింది.తమ పాఠశాలలో విద్యాబుద్దులు నేర్చుకుంటున్న చిన్నారికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి చిన్నారి కి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్,మురళి, వివేక్, నరేష్, రాజేంద్రప్రసాద్, ఏవిఆర్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## శంబు లింగేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపం నిర్మాణం



**మరిపెడ,మార్చి24(ప్రజాజ్యోతి)**

మరిపెడ మండలం లోని తానంచెర్ల గ్రామం లో శంబు లింగేశ్వర స్వామి ఆలయం లో కళ్యాణ మండపంను నిర్మిస్తున్నట్లు మాజీ జెడ్పీసి బాల్నే మాణిక్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎండి తాల్లూరి సతీష్ కుమార్ విజయ దంపతులు సొంత ఖర్చులతో తానంచెర్ల గ్రామం లో శంబులింగేశ్వర స్వామి ఆలయం లో కళ్యాణ మండపాన్ని రూ. 3 లక్షల రూపాయల వ్యయం తో నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తి కావొస్తున్నాయని కళ్యాణ మండపం త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. నిర్మాణానికి సహకరించిన ఆ దంపతులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి.**

యువ (ముఖ్య) నాయకులతో సమీక్ష సమావేశం. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని బాలరాజ్ దొడ్డి నందు రాయపర్తి గ్రామం బి. ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన గ్రామ పార్టీ ఇంచార్జి ఎస్. ఆర్. ఆర్. ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎం. పీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ ఎస్. ఆర్. ఆర్. ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లివిలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, కక్ర రవీందర్ రెడ్డి స్థానిక నాయకులు అయినో గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## క్షణక్షణం.. భయం భయం..



**మరిపెడ,మార్చి24(ప్రజాజ్యోతి)**

అసలే తండా.. అంతా అరకొర వసతులే.. ఆపై నిర్లక్ష్యానికి పరాకాష్టగా పంచాయతీ సిబ్బంది పనితీరు.. వెరసి భూక్య తండాకు మౌలిక వసతుల గండం పట్టుకుంది. ఇది చాలదు అన్నట్లుగా విద్యుత్ అధికారుల అలసత్వంతో మరో గండం తండా వాసులకు ఏర్పడింది. మండలంలోని పలు గ్రామాల్లో పురాతన కాలంలో వేసిన విద్యుత్ స్థంభాలు వానకు తడిసి, ఎండకు ఎండుతూ ఉంటంతో అవి శిథిలావస్తకు చేరుతున్నాయి. అంతే కాకుండా స్థంభాలకు బిగించిన కాసారాలు ఎండకు, వానకు తడిసి పూర్తిగా పాడైపోయాయి. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్యతండాలో కొన్నేళ్ల క్రితం వేసిన స్థంభానికి ఉన్న కాసారం విరిగి దాని గుండా వెళ్తున్న 11కేవీ విద్యుత్ తీగ ఊడింది. అయితే స్థంభం నుంచి వైరెన పిన్ను, విద్యుత్ తీగ ఓ ఇంటికి కనెక్షన్ ఇచ్చిన సర్వీస్ వైర్ ఆధారంగా గాల్లో వేలాడుతోంది. పది రోజులుగా గాల్లో వేలాడుతూ గాలి వీచినపుడు స్థంభానికి ఆనుకోవటంతో మంటలు చెలరేగుతున్నాయని తండా వాసులు తెలుపుతున్నారు. అదే సమయంలో వం-ష్టం వచ్చిన, తీగ తెగి ఇండ్ల మీద పడిన ప్రాణాలు పోతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపి పదిరోజులైనా పట్టించుకోవటంలేదని, ప్రాణాలు పోతేగాని స్పందించరా అంటూ తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని తండా వాసులు కోరుతున్నారు.

# గురువులకు సన్మానం చేసిన ఎస్పీ రమేష్

**-పాఠశాల క్లాస్ మేట్స్ మిత్రబృందం**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా వెంకటాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి దండుగుడం రమేష్ నేడు పోలీస్ శాఖలో ఎస్పీ స్థాయిలో ఉండి నాటి గురువులకు హన్మకొండ హరిత హోటల్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో సన్మానం చేసి సత్కరించారు. కాగా దండుగుడం రమేష్ కు గత మూడు నెలల క్రితం ఎస్పీగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా వెంకటాపూర్ జడ్పీ పాఠశాలలో 1986 – 87 పదవతరగతి బ్యాచ్ కు చెందిన మిత్ర బృందం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ తన గురువులు అయిన హిందీ పండిట్ సర్దార్ పాషా, పిఈటి రాజ నర్సయ్య, తెలుగు పండిట్ రామాచారి లకు ఘనంగా శాలువాలతో సన్మానం చేసి వారిని సత్కరించారు. అంతరం ఎస్పీ రమేష్ కు క్లాస్ మేట్స్ మిత్రబృందం శాలువాలతో సన్మానం చేసి మెమెంటో జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ రమేష్ మాట్లాడుతూ.. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, తను పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు, విద్యాబోధన చేసిన గురువులకు రుణపడి ఉంటానని అన్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాను ఈ స్థాయికి ఎదగడానికి తన తల్లిదండ్రులు, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు కారణమని కొనియాడారు. ఒక మారుమూల గ్రామీణ ప్రాంతం వెంకటాపూర్ పాఠశాలలో చదువుకున్న తాను దేశంలో అత్యున్నత సర్వీస్ లలో ఒకటైన ఐపీఎస్ స్థాయికి ఎదగడం అంటే గురువులు నేర్పిన పట్టుదల, దీక్ష కారణమని తెలిపారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు చంటి భద్రయ్య, శివశంకర్, శ్రీనాథ్, వీరేందర్, ఎస్. రాజయ్య, శ్రీనివాస్, రఘు, లక్ష్మారెడ్డి, కూరెళ్ల రాజయ్య, విద్యాసాగర్, సమ్మరావు, కోటయ్య, వేణుగోపాల్, నగాని రవి, ఫరీద్, నాగేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కరుణశ్రీ, రమ, నవీన, వనమాల తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని 25న చలో ఇంద్ర పార్క్ ధర్నా, హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**చెన్నారావుపేట మార్చి24(ప్రజా జ్యోతి)**



చెన్నారావుపేట మండలం పాపాయిపేట గ్రామంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు జిపి) మండల ప్రధాన కార్యదర్శి కంచదూడయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిపి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాదాసి అశోక్, (సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ )(సిఐటియు) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్, హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు రాష్ట్రంలో ఆరు నెలల నుండి తొమ్మిది నెలల వరకు వేతనాల బకాయి పడ్డాయని వేతనాల కోసం ధర్నాలు చేస్తే తప్ప గ్రాంట్ ఇవ్వని పరిస్థితి ఉంది అని పంచాయతీ కార్మికులు వేతనాలు లేక అలమటిస్తున్నారని ప్రతినిత్యం పనులు చేస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రిగారు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు జనవరి నుండి ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామని ప్రకటించిన మాట నేటికీ అమలు కాకపోవడం పంచాయతీ ఉద్యోగ కార్మికుల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు మొత్తం చెల్లించాలని వేతనాలు నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారాచెల్లించే విధానాన్ని తక్షణమే అమలు చేయాలని రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 వలన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల కార్మికులు అభద్రతా భావానికి లోనై అసంతృప్తితో చాలామంది చనిపోయిన పరిస్థితి ఉందని ఆ విధానాన్ని తొలగించాలని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో ఈనెల 25న చలో ఇందిరా పార్క్ హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఏ శాఖలో లేనటువంటి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని మా పంచాయతీ సిబ్బంది మీదనే పెట్టి దళితులైన 90 శాతం మందిని ఆదివారం సెలవులు పండగ సెలవులు ఉద్యోగ భద్రత లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని స్వయంగా ముఖ్యమంత్రి గారే పంచాయతీ రాజ్ శాఖను పరిశీలించాలని ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుకై నిర్ణయం తీసుకోవాలని గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందిని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని కార్మిక వర్గం అంతా విజయవంతం చేయాలని కోరడమైనదికార్యక్రమంలో మండల జన్ను శ్రీను, బొక్కల శ్యామ్ కుమార్, కన్నం యాకయ్య, గుండె ఐలయ్య, చినురు యాకయ్య, మొర్రి శ్రీను, జె యాకయ్య, ఏ కమలయ్య, బి బద్రు, ఎల్ సంతోష్, జి శ్రీను, ఏ కొమురయ్య, ఏ సుధాకర్, బి యుగేందర్, సది, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, మార్చి 24 ( ప్రజా జ్యోతి )**



సూర్యాపేట జిల్లా బీబీగూడెం శివారులో ఆదివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో మృతిచెందిన తొర్రూరు మండలం కంటాయపాలెం కు చెందిన గడ్డం రవీందర్ (34), ఆయన భార్య రేణుక (28), కుమార్తె రిషిత (8) ల మరణం గ్రామాన్ని విషాదంలో ముంచింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే నేరుగా కంటాయపాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతుల పార్థివ దేహాలను సందర్శించి, వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఒకే కుటుంబం ఇలా రోడ్డుప్రమా దంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమైన విషయం. వారి మరణం పట్ల నాకు ఎంతో బాధ కలిగింది. ఈ కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఏమి భర్తీ చేయలేం. వీరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడతాం. బాధిత కుటుంబానికి తన ప్రగాఢసాను భూతిని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచి, గ్రామ ప్రజలకు రోడ్డుప్ర మాదాలపై అవగాహన పెంచుకో వాలన్న సూచనలు చేశారు. గ్రామ స్థులు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ, ఈ దుర్ఘటనకు బాధ్యత వహించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటన గ్రామం మొత్తాన్ని కలచివేసిన విషాద ఘటనగా మారింది. యశస్విని రెడ్డి ప్రత్యక్షంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడంతో వారికి కొంత భరోసా లభించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

# ఖబరస్తాన్ ప్రహరి గోడ మినార్ల ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

## -ఇద్దరు రిమాండ్ , డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి




**భూపాలపల్లి బ్యూరో మార్చి 24 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని దుబ్బగూడేంప్రాంతం లోని ఓసామాజిక వర్గానికి చెందిన ఖబరస్థాన్ ప్రహరి గోడ మీనర్లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఫిర్యాదు రావడం తో సీఐ రామచందర్ రావు రంగంలోకి దిగి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ టెక్నికల్ మరియు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించి చర్యలు చేపట్టారని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన పాత్రికే యులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తులు ఖబరస్థన్ మినార్లను ధ్వంసం చేశారని ఫిర్యాదు రాగా మా సిబ్బంది అప్రమత్తం ఉంటూ దుండగులని గుర్తించి వారిపై కేసు నమోదు చేశామని నిందితులు ఎ1 నసపురి సాగర్ అలియా సాయి ఎ2 జోడు పవన్ అను వీరిని పల్లె ప్రకృతి వనం సమీపంలో అదుపులోనికి తీసుకొని విచారించగా తాగిన మత్తులో ఈ పని చేశామని నిందితులు అంగీకరించగా వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమండ్ కు తరలించినట్లు డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అతి తక్కువ సమయంలో దుండగులను గుర్తించిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. సున్నితమైన అంశం మీద ఎవరైనా వాట్సాప్ గ్రూప్ లో సామాజిక మధ్యమాల్లో ప్రచారం చేసినట్లయితే చట్టపరమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామచంద్రర్ రావు, ఎస్సై పవన్ కుమార్, పలిమెల ఎస్సై రమేష్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైకిల్‌పై దేశ పర్యటన కాలుష్యంపై అవగాహన

## యువకులకు స్వాగతం పలికిన యోగా గురువు శ్రీనివాస్, బ్రహ్మశ్రీ నాగిళ్ల వేణు శర్మ



**వర్ధన్నపేట మార్చి 24 (ప్రజా జ్యోతి):**

సైకిళ్లపై దేశ పర్యటన వాహన కాలుష్యం పై అవగాహన కల్పించేందుకు కొత్తగూడెం యువకులు పండు రాథోడ్, రాజు సైకిళ్లపై దేశ పర్యటనకు బయలుదేరారు. ఖమ్మం నుండి బయలుదేరి సోమవారం ఉదయం వరంగల్లోని ఖిలా వరంగల్ కోట, శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకుని, హనుమ కొండ లోని ప్రముఖ చారిత్రాత్మకమైన వేయి స్తంభాల గుడికి చేరుకున్న యువకులకు ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్, బ్రహ్మశ్రీ నాగిళ్ల వేణు శర్మ ఈ ఇరువురు కలిసి యువకులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ... భారతదేశంలోని నేటి యువత రానికి ఇలాంటి యువకులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఈ యువకులు దేశంలోని ప్రముఖ చారిత్రాత్మకమైన కట్టడాలను దర్శించుకు ంటూ. ఆలయ విశేషాలను తెలుసుకుంటూ, దేవాలయాలకు వచ్చేటువంటి భక్తులకు కాలుష్య నివారణకు తీసుకోవాల్సినటువంటి సూచనలను తెలియజేస్తూ, ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ యువకులకు దేశంపై, దేశంలో ఉన్నటువంటి ప్రజలపై ఉన్నటువంటి ప్రేమ చాలా గొప్పదని తెలియజేశారు. ఈ సందర్భంగా నాగిళ్ల వేణు శర్మ యువకులకు భోజన వసతి తో పాటు ప్రయాణంలో వేసుకోవడానికి బట్టలు, పండ్లు, మంచినీటిని అందించడం జరిగింది. మీడియా ద్వారా యువకుల పర్యటనకు సంబంధించిన విషయం తెలుసుకున్న ప్రజలు వీరికి స్వాగతం పలుకుతూ కనీస అవసరాలను తీర్చే బాధ్యతను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని నాగిళ్ల వేణు శర్మ కోరారు..

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎస్ఎఫ్ఐ



**ఎల్కతుర్తి మార్చి 24 (ప్రజా జ్యోతి)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ప్రభుత్వ హైస్కూల్లో సోమవారం రోజున మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ. హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత గా విద్యార్థులకు అందించాలన్నారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ బాత్రూమ్స్ లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కావెంజర్లకు నాలుగు ఐదు నెలలు జీతాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సన్నీ అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ప్రాణ త్యాగాలకైనా సిద్ధం



**భీమదేవరపల్లి మార్చి 24 ప్రజా జ్యోతి**

ఆభీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో సోమవారం నాడు ముల్కనూర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించద్దని డిమాండ్ చేశారు. సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు అన్ని గ్రామాలలో సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాలు ఉన్నందున ముల్కనూరులో కూడా అంబేద్కర్ విగ్రహాన్ని యధాతథంగా అలానే ఉంచాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మండల జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య, మాజీ సమ్మక్క సారలమ్మ చైర్మన్ మాడుగుల అశోక్, మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజు, కన్వీనర్ దాట్ల రాజు, బి ఎస్ పి మండల అధ్యక్షుడు బుసమల్ల రాజు, తాడూరి చిరంజీవి , మాడుగుల పోచయ్య , గొర్రె సదానందం, గజ్జెల రమేష్, పోగుల శ్రీకాంత్, గడిపే బిక్షపతి, వేముల జగదీష్, చిట్యాల కిరణ్, సీతంపేట భాస్కర్, పాపక్క, సీతక్క, దళిత బహుజన నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితిలో తొలగించవద్దని తొలగిస్తే ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.

# నిరుపేదలకు,అనాధలకు కొండంత అండ ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ,మార్చి 24, ప్రజా జ్యోతి**

అనాధలకు కొండంత అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి. పుట్టగానే తల్లి ప్రేమకు దూరమైంది. ఆ చిన్నారి. అల్లారుముద్దుగా చూసుకుంటున్న తండ్రి సైతం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ బాలిక అనాథగా మిగిలింది. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీ కి చెందిన బొమ్మెర సతీష్ కు రక్షితతో 10 సంవత్సరాల కిందట వివాహమైంది. వారికి తొమ్మిదేళ్ల కుమార్తె సాయిప్రియ ఉంది. విధి వశాత్తూ పాప జన్మించిన 9 రోజులకే అనారోగ్యంతో తల్లి రక్షిత చనిపోయారు. గౌడ కులానికి చెందిన సతీష్ కులవృత్తి అయిన తాటిచెట్లు ఎక్కుతూ కళ్ళు గీసి అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజువారి వృత్తిపనిలో భాగంగా తాటి చెట్లు ఎక్కి తిరిగి ఇంటికి వెళ్తుండగా. మండల కేంద్రం శివారులో వరంగల్‌- ఖమ్మం జాతీయ రహదా రిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సతీష్ అక్కడి కక్కడే మృతిచెందారు. దాంతో సాయి ప్రియ తల్లి తండ్రులు లేక అనాధ అయింది. విషయాన్ని తెలుసుకున్న బి. ఆర్. ఎస్ జిల్లా నాయకుడు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం స్పందించి బాలికను, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బాలిక చదువుకు అయ్యే ఖర్చునుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. మాజీ జెడ్పిటి సి రంగు కుమారుడు మాజీ సర్పంచ్లు రవీందర్ రెడ్డి గారి నర్సయ్య ప్రసాద్ ఎంపిటిసి రామచందర్ ఫౌండేషన్ ప్రతినిధులు రంగారెడ్డి , సంతోష్ గౌడ్ ,మధుకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు సురేందర్ రాథోడ్ స్థానిక బి. ఆర్. ఎస్ నాయపాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే నా లక్ష్యం



**రాయపర్తి, మార్చి24,ప్రజా జ్యోతి**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నీరుపేద,బాధిత కుటుంబాలకు అండగా ఎస్. అర్. అర్. ఫౌండేషన్. రాయపర్తి మండలం కొండూరుగ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన అంగడి పోషయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన. ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎం. పీ. పీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, గారే నర్సయ్య స్థానిక నాయకులు తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్,నేరెళ్ల మహేష్, పార్టీ ముఖ్య నాయకులు ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, చందు సతీష్, ఉపేందర్ పాల్గొన్నారు.

# చింత చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి



**వర్ధన్నపేట మార్చి 24 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చింతకాయ దుల్పడానికి వచ్చిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెట్టు నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నేతవత్ నిమ్మ 35 స ,, నీలగిరి స్వామి తండా, కులం లంబాడ, చింతకాయ దుల్పడానికి వచ్చి మీకు సగం మాకు సగం అని మాట్లాడుకొని చింతకాయ దులుపుతుండగా ప్రమాదవశాత్తు చెట్టి పై నుండి కాలుజారి కిందపడి తలకు తీవ్రంగా గాయమై మృతి చెందాడని మృతుడు భార్య నేతవత్ శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేయనైనది...

## కోటగుళ్ల ను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం



**గణపురంమార్చి, 25(ప్రజాజ్యోతి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను ఇటలీకి చెందిన రాబర్టో ,మేఘా ఆధ్వర్యంలో ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం సోమవారం సందర్శించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రభిషేకం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజే శా రు. ఇటలీ బృందం ఆలయ శిల్ప సంపదను తమ కెమెరాల్లో ఫోటోలు వీడియోలు చిత్రీకరిం చుకు న్నారు. హైదరాబాదులో నూతనంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్ళని సందర్శించినట్లు ఇటలీ బృందం తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**-మనలో సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు**

**-ఏర్పాటు చేసిన కరీం చికెన్ సెంటర్ అజీమ్ బాయ్**

**-దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో కరీం చికెన్ సెంటర్ అజీమ్ బాయ్**



**పర్వతగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి)**

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ – ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని కరీం చికెన్ సెంటర్ అజీమ్ అన్నారు. సోమవారం రోజున పర్వతగిరి మండల పరిధిలోని కరీం చికెన్ సెంటర్ అజీమ్ ఇంటి ఆవరణలో పర్వతగిరి, కల్లెడ గ్రామాల మైనారిటీ సోదరులకు ఏర్పాటు చేసిన దావత్ – ఏ – ఇఫ్తార్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా కరీం చికెన్ సెంటర్ అజీమ్ బాయ్ మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్యఐక్యతభావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగాప్రార్థనలుచేయాలని ఆయన ముస్లిం మండల సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని తెలిపారు. మండల ముస్లిం సోదర సోదరీమణులకు అజీమ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు. 49

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్



**మార్చి 24 హనుమకొండ ప్రతినిధి (ప్రజాజ్యోతి)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ ను పబ్లిక్ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సంతోషినితో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నేరానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు. సిపిని కలసిన వారిలో అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవి కిరణ్, బృంద, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పావని,దుర్గ బాయి వున్నారు.

# రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ ను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**-క్షేత్ర స్థాయి లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్....**

**-ఈ నెల 25 నుండి 27 వరకు కొనసాగనున్న మేళ**

**వరంగల్ బ్యూరో మార్చి 24 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం సాయంత్రం ఈ నెల 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు జి.ఏం. కన్వెన్షన్ హాల్, నక్కలపల్లి రోడ్, రంగసాయిపేట, వరంగల్ యందు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పటిష్టంగా చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం అండ్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ నిర్వహించడం జరుగుతుందని మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన 40 రైతు ఉత్పత్తిదారు సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్, మరియు అమ్మకం వంటి కార్యక్రమాలు ఉంటాయని రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పొందేటటువంటి



వివిధ బ్యాంకు లింకేజీ పథకాలు నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అందరూ రైతులకు అందించబడుతుందని ఇట్టి సదవకాశాన్నివినియోగించుకొవడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్య రాణి, జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్వీస్ అవార్డు అందుకున్న రేడియోగ్రాఫర్ రాస మల్ల కృష్ణ




**మార్చి 24 ,హనుమకొండ జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కళాశాలలో హనుమకొండ జిల్లా టిబి ఆఫీసర్ హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఉత్తమ సర్వీస్ చేసినందుకుగాను రేడియోగ్రాఫర రసమల్ల కృష్ణ కి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందిస్తూ ఉత్తమ సర్వీస్ అవార్డు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా డి ఎం హెచ్ ఓ అప్పయ్య లలిత దేవి మేడం పాల్గొన్నారు.

# వెంకటాపురం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**-రికార్డ్ నిఘానేత్రాల పనితీరును పరిశీలించిన ఏ.ఎస్.పి**



**వెంకటాపురం,మార్చి 24 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం నేర నియంత్రణ పరిశోధనలో భాగంగా సోమవారం ఏటునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐ.పి.ఎస్ వెంకటాపురం పోలీస్ స్టేషన్ ని సందర్శించి ఆకస్మికంగా స్టేషన్ రికార్డ్స్5%ం% వర్టికల్ పరంగా మెన్ యొక్క పనితీరుని తనిఖీ చేయడం జరిగింది. వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా నేత్రాలైన సిసిటివి పనితీరును పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ ద్వారా చెక్ చేయడం జరిగింది. అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా సన్నద్ధంగా ఉండాలని,సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ములుగు జిల్లాలో మావోయిస్టుల కదలికలపై అనునిత్యం దృష్టి సారించాలని,గ్రామాలలో అపరిచిత వ్యక్తుల రాకపోకలపై కన్నేసి ఉంచాలని అన్నారు. మావోయిస్టులు అమాయక ఆదివాసి ప్రజలను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. గతంలో కేసులలో అరెస్ట్ అయిన మావోయిస్టు పార్టీ సభ్యులను,సానుభూతిపరులను అనునిత్యం పర్యవేక్షిస్తుండాలని సూచించారు. వెంకటాపురం గోదావరినది పరివాహక ప్రాంతమైనందున ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించాలని,అక్రమంగా ఇసుక తరలించే వారి పైన కఠిన చర్యలు తీసుకోని వాహనాలను సీజ్ చేయాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక క్వారీలపైన ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ బండారి కుమార్,వెంకటాపురం ఎస్.ఐ కె. తిరుపతి రావు,సివిల్,సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్లకొండలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం

**పర్వతగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి)**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో నూతనముగా వడ్లకొండ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం లో శ్రీ హనుమాన్ లక్ష్మణ, గణపతి, శివలింగ నందిశ్వర,నాగేంద్రస్వామి, నవగ్రహ, కీర్తిధ్వజ శిఖర కళాశ ప్రతిష్ట మహోత్సవం తేది. 02.04.2025 బుధవారం నుండి 04.04. 2025 శుక్రవారం జరుగు ఆహ్వానం పత్రిక ను నూతనముగా నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆలయంలో ఆలయ నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానం పత్రికను ఆలయ ప్రతిష్ట పూజారి వేద పండితులు విడుదల చేసారు.

## రోడ్డు ప్రమాదానికి కారణమైన లారి పట్టివేత

**-లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్న ఎస్సై సురేష్**

**నర్సింహులపేట మార్చి 24 (ప్రజా జ్యోతి)**





మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం శివారు ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై రెండు రోజుల క్రితం తొర్రూరు మండలానికి చెందిన వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను తెల్లవారుజామున ఓ గుర్తు తెలియని లారి ఢీ కొట్టడంతోఆటోలో ఉన్న పలువురికి గాయలవడంతో పాటు, ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారి వివిధ ప్రాంతంలోని సిసి కెమెరాలను పరిశీలిస్తూ లారీని ఖమ్మం ప్రాంతంలో లారి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నాం అని స్థానిక ఎస్ఐ సురేష్ తెలిపారు.. 50

# కోటి గోటి తలంబ్రాల భద్రాచలంలో సమర్పణ

**-వందలాది మంది భక్తుల హాజరు**

**గణపురం ప్రజాజ్యోతి మార్చి 24**

రామదాసు భక్తి మండలి శ్రీరామదాసు తిరుపతమ్మ తిరుపతి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి అత్యంత భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించిన వరి పంట ఒలిపించి తయారు చేసే తలంబ్రాలు సోమవారం భద్రాచలంలో కోటి గోటి తలంబ్రాల ఒలిచిన బియ్యం రామదాసు భక్తి మండలి రామదాసు తిరుపతమ్మ తిరుపతి ఆధ్వర్యంలో భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు సమక్షంలో అందజేశారు. గత రెండు నెలలుగా దక్షిణ భారత దేశం నలుమూలల నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో అశేష భక్త జనం గోటితో ఒలిచి తయారుచేసిన సుమారు మూడు క్వింటాళ్ల తలంబ్రాలను శ్రీరామన వమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ చంద్రుల కళ్యాణార్థమై సాక్షాత్తు ఆ స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణల నడుమ భక్తుల ఆటపాటలు కోలాటాలతో పాదయాత్రగా వచ్చి ఆలయ ఈవో మరియు ఏఈఓ కు అందించడం జరిగినది. రామదాసు భక్తి మండలి తరఫున భక్తులు సమర్పించిన చీర సారె వివిధ రకాల పిండి వంటలు, పండ్లు, ఫలహారాలు, ముత్యాలు మొదలగు అపురూప కానుకలను ఆలయంలో అందించారు. అలాగే అన్నదానం కొరకు రామదాసు భక్తి మండలి



ద్వారా సేకరించిన సుమారు ఐదు క్వింటాళ్ల బియ్యం తానీశ భవనంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో సాయిబాబా మాట్లాడుతూ ఆనాడు ఆ రామచంద్రుని గుడి నిర్మాణం కొరకు భక్త రామదాసు ఈనాడు రామయ్య కళ్యాణం కొరకు రామదాసు తిరుపతమ్మ తిరుపతి పుణ్య దంపతులు విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. రామదాసు వారసులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాముని సేవలో తరించే భాగ్యం మా కంచర్ల వంశానికి దక్కిందని ఇప్పుడు అంతటి మహాభాగ్యం రామదాసు కుటుంబానికి, రామదాసు భక్తి మండలి వారికి కోటి కోటి తలంబ్రాలు సమూహానికి లభించి ందని తెలిపారు. పలువురు భక్తులు మాట్లాడుతూ రామనామం విశ్వవ్యాప్తమైందని, ఈ కార్యక్రమం కూడా విశ్వవ్యాప్తం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహా రాష్ట్ర కర్ణాటక, తమిళనాడు మొదలగు రాష్ట్రాల నుండి అశేష భక్తజన వాహిని పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రామదాసు తిరుపతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించ చడం తమ జన్మజన్మల భాగ్యమని పూర్వజన్మలో ఎంతో సుకృతం చేసుకుంటే తప్ప ఇలాంటి మహా యజ్ఞం చేసే అవకాశం అందరికీ రాదని అన్నారు. ఇంతటి మహోన్నత కార్యక్రమంలో నాతో పాటు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో నాకు సహకరించిన భక్తమండలి సభ్యులకు కోటిగోటి తలంబ్రాల సమూహం తరఫున వడ్లు ఒలిచిన ఒలిపించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహకరిస్తున్న భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు పుణ్య దంపతులకు, భద్రాచల సీతారామచంద్రస్వామి ఆలయ ఈవో, ఏఈవో, అర్చకులు మరియు ఇతర సిబ్బంది కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని రామదాసు తిరుపతమ్మ తిరుపతి అన్నారు.

## ఘనంగా కోటగిరి సతీష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- అభిమానానికి ధన్యవాదాలు తెలిపిన సతీష్ గౌడ్**



**టేకుమట్ల మార్చి 24 ప్రజాజ్యోతి న్యూస్**

కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన నాయకులు కాంగ్రెస్ నాయకులు, వ్యాపారస్తులు, మండల ప్రజలు సతీష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపి, వేరువేరుగా సతీష్ గౌడ్ తో కేకులు కట్ చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్ని కష్టాలు ఎదురైనా నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కోసం యువకులను ప్రజలను చైతన్య పరుస్తూ, పార్టీ అధికారంలోకి రావడానికి సతీష్ గౌడ్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా ఆర్థి కంగా మానసికంగా హింసించిన పార్టీ సిద్ధాంతాలను ముక్కుని ప్రజలను చైతన్యపరిచి యువతను ఏకం చేసి నేడు టేకుమట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీని అత్యంత బలోపేతం చేసిన ఘనత సతీష్ గౌడ్ కే దక్కుతుంది అన్నారు. సతీష్ గౌడ్ ప్రజల మధ్యలో తన జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వచ్చే జన్మదినం నాటికి రాజకీయంగా మంచి పదవిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కోటవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## రమణయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట మార్చి 24 ప్రజా జ్యోతి:**

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గిరబోయిన రమణయ్య ఇటీవల మృతి చెందగా 1989- 90 బ్యాచ్ కు చెందిన ఎస్ ఎస్ సి మిత్రులు జమ చేసిన 50 వేల రూపాయలు సోమవారం శాయంపేట ఎస్బిఐ బ్యాంకులో మృతుడు రమణయ్య కూతురు గిరబోయిన సుస్మిత పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, బలబద్ర హైమావతి సంతోష్, దాసి రాజేందర్, కుసుమ ప్రసాద్, బాసని నాగభూషణం, బట్టు సుధాకర్, ఎస్ మల్లయ్య, పలబోయిన రామరాజు, బడుగు సత్యనారాయణ, పైడిమల రమేష్, శ్రీ కిషన్, నడిగొట్టు వీరస్వామి, బాబు, దుబాసి రవి, నాలికే ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## హిందుత్వాన్ని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు, కుల రాజకీయాలు మానుకోవాలని..!

**-ఎమ్మెల్యేకి ఆర్ నాగరాజు ఇఫ్తార్ విందు ఇస్తే తప్పేంటి..?**

**-కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని కించపరచడం సరికాదు**

**పర్వతగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి)**



పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ గతంలో విద్యా వ్యవస్థను పెంచాలి గుళ్ళు కడితే బిచ్చగాళ్ళు అవుతారు, బడులు కడితే విద్యావం తులు అవుతారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులిమి బిజెపి నాయకులు ఎన్నో ఆరోపణలు చేశారని ప్రస్తుతం ఇఫ్తార్ విందు ఇచ్చిన కూడా అలాగే మత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఇకనైనా బిజెపి పార్టీ హిందు త్వాన్ని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు, కుల రాజకీయాలు, కుళ్ళు రాజకీయాలు మానుకో వాలని అనిల్ రావు హితవు పలికారు. ప్రజల్లో విశ్వాసముంటే నాయకుడిగా గెలిపిస్తారు మతాన్ని, కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు లేదని ఒక ఉన్నతమైన స్థాయిలో ఐఎస్ అధికారిగా ఎంతోమం దికి కులాలను, మతాలను, చూడకుండా న్యాయం చేసిన వ్యక్తి అని అన్నారు. గిరిజన కులస్తులు తీజ్ పండుగలు చేసుకుంటే పాల్గొన్నారని, ముదిరాజులు పెద్దమ్మ గంగమ్మ పండుగలకు, గౌడ కులస్తులకు కాటమయ్య కు, క్రిస్మస్ పండుగ వస్తే ప్రతి ఒక్క చర్చికి, రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా ఆర్థికంగా శుభాకాంక్షలు ఇఫ్తార్ విందులను ఇస్తూ కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని అగౌరవంగా మాట్లా డడం కించపరచడం సరికాదని అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒక ఇఫ్తార్ విందు నైన ఏర్పాటుచేసిన సం ఘటనలు ఉన్నాయ అని ప్రశ్నించారు. భారతదేశం మతా లకు, సాంప్రదాయా లకు, సంస్కృతికి పుట్టిన ఇల్లు లాంటిదని భిన్నత్వంలో ఏకత్వంగా సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన మనం ఇంకా మతాల ను, కులాలను రెచ్చగొడుతూ కుటిల రాజకీయాలకు పాల్పడుతూ మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని అన్నారు. ఇక ఓటర్ల విషయా నికొస్తే మతాలను, కులాలను రెచ్చగొట్టే పార్టీలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకం పట్టం కట్టారని అది గుర్తుంచుకొని మాట్లాడాలని ఓట్ల కోసం, ఓటు బ్యాంకు కోసం, మతాల మధ్య చిచ్చు పెట్టాల్సిన కాంగ్రెస్ పార్టీకి కానీ స్థానిక ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు గాని లేదని అన్నారు. ఇక స్థానిక ఎలక్షన్ల విషయానికొస్తే ఓటర్లు చైతన్య వంతులని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అంతా ఒక్కటే అని నిరూపిస్తారని బిజెపి అదో షాడో పార్టీ, బీఆర్ ఎస్ ఎ న్ని నాటకాలు ఆడినా ఎన్ని కుళ్ళు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీకే నగారా మోగించడం ఖాయమని అన్నారు.

## "ఒకే దేశం-ఒకే ఎన్నిక"..బిజెపి దృష్టికోణం..!

**-భారతదేశంలో విపక్షపార్టీలవి అవకాశవాద రాజకీయాలు..**

**-ప్రోగ్రామ్ డివిజన్ కన్వీనర్ రాదారపు శివకుమార్**



**సంగెం, గీసుగొండ, మార్చి 24 (ప్రజాజ్యోతి):**

భారతదేశంలో విపక్షపార్టీల వి అవకాశవాద రాజకీయాలు అని, బిజెపి జిల్లా నాయకులు ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రోగ్రాం డివిజన్ కన్వీనర్ రాదారపు శివకుమార్ అన్నారు. సోమవారం రోజున 15వ డివిజన్ మొగిలిచెర్లలో కర్మశాల బిజెపి డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం నిర్వహించడం జరిగింది. బిజెపి జిల్లా నాయ కులు, ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రోగ్రాం డివిజన్ కన్వీనర్ రాదారపు శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీల అమలు చేతకాక తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం దృష్ట్యా రాజకీయాలు చేస్తూ, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అనే చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, జిల్లా కౌన్సిలర్ బిల్లా రమేష్, డివిజన్ నాయకులు స్వామి, గుండెబోయిన రంజిత్, పిల్లల రవీందర్, రాదారపు మల్లికార్జున్, జెట్ల నాగరాజు, గబ్బేట శ్రీనివాస్, బందేల రేణుక, కందుల రవివర్మ, ల్యాదళ్ళ శ్యామ్, మండ కోర్నెల్, కొట్టే భవాని, పంజా స్రవంతి, ల్యాదళ్ల సంధ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్థివ దేహాన్ని సందర్శించిన సాయి తిరుపతి రెడ్డి

**పరకాల మార్చి 24 ప్రజా జ్యోతి: పరకాల పురపాలక**



పరకాల పురపాలక 15వ వార్డు పరిధిలో గన్నోజు శరత్ వారి తండ్రి అనారోగ్యంతో మరణించగా సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ మాజీ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చిన్నారి సాయిప్రియ కు అండగా నిలిచి, ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయులు

**రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన బొమ్మెర సాయిప్రియ కు పాఠశాల ఉపాధ్యాయులు అండగా నిలిచారు. 10 సంవత్సరాల క్రితం తల్లి రక్షిత, ఇటీవల తండ్రి సతీష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా చిన్నారి సాయి ప్రియ అనాథగా మిగిలింది. తమ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న చిన్నారికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి చిన్నారి కి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్, మురళి, వివేక్, నరేష్, రాజేంద్రప్రసాద్, ఏవిఆర్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా దయన్న



**కొడకండ్ల రూరల్ ,మార్చి 24 (ప్రజాజ్యోతి) :**
మండలంలోని జీబీ తండా కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విరేష్ భార్య సరస్వతి అనారోగ్య సమస్యలతో లెజర్ శివగంగా ఈఎన్టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం హాస్పిటల్ కి వెళ్లి సరస్వతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులకు అడిగి తెలుసుకొని వారిని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## శంకర నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**కొడకండ్ల, మార్చి 24 ( ప్రజాజ్యోతి) :**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రగతి సేవా స్వచ్ఛంద సంస్థ సహకారంతో హైదరాబాద్ లోని శంకర నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. సోమవారం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ హరికృష్ణ అధ్యక్షతన ఈ శిబిరానికి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన పేషెంట్లకు కంటి పరీక్షలు, కంటి శుక్లం టెస్టులు నిర్వహించామని అన్నారు. ఈ టెస్టుల అనంతరం 45 మంది రోగులు కంటి శుక్లం శస్త్ర చికిత్సకు ఎంపికయ్యారనీ శస్త్ర చికిత్సకు ఎంపికైన పేషెంట్లకు ప్రత్యేక వాహనం ద్వారా ఆసుపత్రికి తరలిస్తామని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో ఉచిత భోజనాలు, మందులు, వసతి కల్పించబోతున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం సజావుగా సాగడంతో జిల్లా డీఎంహెచ్వో సుదీర్ మండల వైద్య బృందానికి అభినందనలు తెలియజేశారు.

## సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన డిఈ పాపిరెడ్డి



**చిట్యాలమార్చి 24 ( ప్రజాజ్యోతి) :**
మండలంలోని గోపాలపురం గ్రామంలో ఓవర్ లోడ్ సమస్య ఉందని అధికారులు స్పందించి గ మూడు 25 కెవిఎ సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను గ్రామంలో విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం భూపాలపల్లి డివిజనల్ డి ఈ పాపిరెడ్డి హాజరై గ్రామంలోనీ విద్యుత్ వినియోగదారులు, కరెంటు అధికారులతో కలిసి ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండాకాలంలో కరెంటు సమస్యలు తలెత్తకుండా ఉండాలనే లక్ష్యంతో గ్రామంలో మూడు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండలంలోని గ్రామాలలో ఏలాంటి కరెంటు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లోని అధికారులు చూసుకుంటారని ఏమైనా కరెంటు సమస్యలు ఉంటే ప్రజలు కూడా అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గోపాలపురం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం వల్ల సమస్య పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సబ్ డివిజన్ ఏడిఈ సందీప్ పాటిల్ ఏఈ చంద్రశేఖర్,లైన్ ఇన్స్పెక్టర్ రాజేందర్, ఏఎల్ఎం బోయిని సంతోష్, జిపి ఎలక్ట్రిషన్ కటికం శ్రీకాంత్ గ్రామస్తులుపాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని ముందే గుర్తిస్తే చికిత్స సులభం

**-వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష**

**గణపురంమార్చి, 24 (ప్రజాజ్యోతి):**
వ్యాధిని ముందే గుర్తిస్తే చికిత్స సులభమనిక్షయ వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారివి డాక్టర్ అల్లూరి అనుష అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం గణపురం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారువ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమ వుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకు ని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నామని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందనే అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. బాధితులకు మందులు



అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాని అనూష తెలిపారు. ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, డాక్టర్ సాయి సుచరిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**-టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ డిమాండ్**




**వరంగల్ సిటీ, మార్చి 24 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, వరంగల్ జిల్లా శాఖ విస్తృతస్థాయి సమావేశం సోమవారం నగరంలోని రంగశాయిపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి సమావేశాన్ని సమన్వయపరిచారు. రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ అవసరాల కొరకు పెట్టుకున్న సరెండర్ లీవులు, జిపిఎఫ్ లోన్లు, మరియు ఫైనల్ సెటిల్మెంట్లు గత రెండు సంవత్సరాలుగా రాక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని, ఈ నెల మార్చి 31 లోపు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2024 మార్చి నుండి పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని వీటి కొరకు రిటైర్డ్ ఉద్యోగులు కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకోవడం విచారకరమని, ఉపాధ్యాయులు తమ వేతనం నుండి దాచుకున్న డబ్బులు ఇవ్వకపోవడం ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేకపోవడం అని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 5 డీఏ లు పెండింగ్లో ఉండడం విచారకరమని, జూలై 2023 నుండి ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, డిఏ లు అడిగితే వేతనాలు ఇవ్వడమే ఇబ్బందిగా ఉందని డిఏలు అడగవద్దని సాక్షాత్తు సీఎం అసెంబ్లీలో ప్రకటించడం శోచనీయమని అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ప్రభుత్వ దీనస్థితిని తెలియజేస్తున్నాయని, డిఏ లు ఉద్యోగుల హక్కు అని, కేంద్ర ప్రభుత్వం రెగ్యులర్గా తమ ఉద్యోగులకు డిఏలు ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్ర ప్రభుత్వం డి ఏ ప్రకటించగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్ కార్డులు పనిచేయక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఉద్యోగుల భాగస్వామ్యంతో ఎంప్లాయిస్ హెల్త్ స్కీములు పకడ్బందీగా అమలు చేయాలని, ఎస్. ఎస్. సి స్పాట్ వాల్యూయేషన్ రేట్లు పెంచాలని, ఈ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జయ స్వామి, జిల్లా కార్యదర్శి బి పూర్ణచందర్, ఎం వెంకటేశ్వర్లు, పి సురేష్ బాబు, మండల బాధ్యులు పి మల్లికార్జున్, డి రమేష్, ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్ఠ, పూజారి వేద పండితుల చే ప్రతిష్ఠ కార్యక్రమములు

శ్రీమత్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ సప్తమి శుక్రవారం సరియగు తేది. 02. 04. 2025 బుధవారం రోజున ఉదయం. 09. 00 గంటల నుండి మంగళవాయిద్యములచే శ్రీ మహా గణధిపతి పూజ, వైదిక పుణ్యాహవచనము, షోడా శామాతృక పూజలు, పంచాంగవ్య ప్రశాన యాగశాల ప్రవేశం, ద్వారా తోరణ పూజ స్తంభపూజ, ఆకాండ స్థాపన, అంకురార్పణ, ప్రధాన కళస్థాపన, ఏకశితి పదవాస్తు భైరవ హోగిని, క్షేత్రపాల నవగ్రహ సర్వతో భద్ర మండల అవగాహన ప్రతిష్ట మూర్తుల అవగాహన ప్రతుష్ట యాగరంభం వాస్తు హోమధులు మహనీవేదన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణలు సాయంత్రం 5. 00 గంటల నుండి పూజలు, జాలధి వాసము జరుపబడును. తేది. 03. 04. 2925 గురువారం రోజున ఉదయం 8. 00 గంటల నుండి వేద పారాయణ ఉపనిషత్ పారాయణ, శ్రీ మహా గణపతి పూజ, వరుణ యనం, పంచామృతా, నవనీతది వాసములు, మూల మంత్రనుస్థాన వాహనం లు, ఉదయం. 11. 00 నుండి ప్రతిష్ట మూర్తుల ఊరేగింపు, గ్రామోత్సవంవైభవముగా జరుగుతుంది.,తేదీ. 04. 04 . 2025 న ఉదయం 07. 42 నిముషాలకు మృగశిర నక్షత్రయుక్త మేష లగ్న సుముహూర్తం న శ్రీ సీతారామచంద్ర స్వామి మరియు పరివార దేవత యంత్ర విగ్రహ ప్రతిష్టపనలు చేయుటకు శుభం శ్రీ మాతదేవి ఉపసకులు కోటి డిపోస్త్రావప్రధాన ఆధ్వర్యులు చతుర్వతదిక ప్రతిష్ట చార్యులు శ్రీ శ్రీ శ్రీ రేవల్లి రాజు శర్మ గారి కరకములచే యంత్ర స్థాపన జరుగునని ఆలయ ప్రతిష్ట పూజారి భాస్కరచారి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు ఆమడగాని రాజు యాదవ్ మాజీ సర్పంచ్, అత్తి రేవతి కుమార్ మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ వడ్లకొండలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రారంభ ఉత్సవాలలో ఆలయ నిర్మాణం నకు విరాళాలు ఇచ్చిన



భక్తులు, గ్రామ ప్రజలు, మండల ప్రజలు అందరు పాలుగోని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమలో ఆలయ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు,చందసాని సమ్మయ్య, జుట్టుకొండ రమేష్, కరిమిళ్ల దేవేందర్ రావు, జుట్టుకొండ రాజు,తక్కళ్లపెల్లి సంపత్ రావు, దాడి లింగయ్య, కరిమిళ్ల దుర్గారావు, దాడి సాదనందం, దాడి మురళి,దాడి వినయ్, కోదాటి. కుమార్ రావు, అలుగునురి రాజు,తదితరులు పాలుగోన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**శాయంపేట మార్చి, 24(ప్రజాజ్యోతి):**
శాయంపేట వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మండల కేంద్రంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పరకాల రఘు, ఉపాధ్యక్షుడిగా పరికి రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఆరికిల్ల దేవయ్య, కోశాధికారిగా గూడెపు వేమేందర్, కార్యదర్శులుగా బాసాని శ్రీహరి, సారంగపాణి, బాసాని సాంబ మూర్తి, కుక్కల రమేష్, సభ్యులుగా శ్రీనాథ్, గూడెపు హరికృష్ణ, కుమారస్వామి ఎ న్నికయ్యారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పరకాల రఘును సన్మానించారు. మా ట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్‌ను నిత్య జీవితంలో ఒక భా గం చేసుకోవాలన్నారు. చాలామంది చిన్న వయస్సులోనే బీపీ, షుగర్ బారిన పడుతున్నారని, ప్రతిరోజూ ఉదయం వాకింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. 55

## బెట్టింగ్ కు పాల్పడితే సమాచారం ఇవ్వండి : ఏసీపీ సతీష్ బాబు



**పరకాల మార్చి 24 ప్రజా జ్యోతి**
క్రికెట్ బెట్టింగ్కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల ఏసీపీ సతీష్‌బాబు తెలిపారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు ప్రారంభమైన ఎవరైనా క్రికెట్ మ్యాచ్ల బెట్టింగ్లకు పాల్పడితే వారిపై చట ్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పరకాల డివిజన్ పరిధిలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్కు పాల్పడితే సమాచారం ఇవ్వాలన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు.. తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా చలివేంద్రం ప్రారంభం

**డోర్నకల్ మార్చి 24 (ప్రజాజ్యోతి)**
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ప్రారంభించడం అభినందనీయమని చిలుకోడు గ్రామ స్పెషల్ ఆఫీసర్ వీరభద్రరావు, రాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన చిలుకోడు గ్రామంలో దివంగత రమన బోయిన వెంకన్న ప్రమీల జ్ఞాపకార్థంగా తనయుడు రమన బోయిన రాజు ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా చలివేంద్రాన్ని నిర్వహిసున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవయే మాధవ సేవ అని భావించి గత మూడు సంవత్సరాలుగా చలివేంద్రాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. చిలుకోడు మూడు కుడలి సమీపంలో ఉన్న చలివేంద్రం వల్ల ప్రయాణీకులు, బాటసారుల దాహార్తిని మండు వేసవిలో తీర్చడమనే సేవా కార్యక్రమం, మహోన్నతమైన విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా రమనబోయిన రాజు మాట్లాడుతూ:గతంలో నిరుపేదలైన కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇలాంటి సేవాకార్యక్రమాలు మరెన్నో చేస్తానని, గ్రామస్తులంతా అండగా నిలవాలని కోరారు. తన పుట్టిన ఊరిని తీర్చిదిద్ది రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా రాజు తెలిపారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అవినాష్, కార్యదర్శి కృష్ణ ప్రసాద్, గ్రామ నాయకులు రాయల నరేష్, కాడెం బాబు, మాజీ ఉప సర్పంచ్ జార్పుల వెంకన్న, సమ్మెట శ్రీనివాస్, అనంతల ఉపేందర్, దేశిని ఉపేందర్, బాధర బోయిన నాగన్న, బడితపురి నాగరాజు, రుద్రాక్షల రామ్మోహన్, గవిని సత్యనారాయణ, మంద వెంకన్న దడిగల రవి, గోరు లక్ష్మీనారాయణ, రాచకొండ వినోద్, పొన్నం సైదులు, షేక్ నాజర్, వై రమేష్, బంక నగేష్ తదితరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

